కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

చెన్నూర్ రూరల్, జనవరి 20: చెన్నూర్ మండలంలోని పొన్నారం గ్రామ సమీపంలో కోడి పందేల స్థావరంపై చెన్నూర్ సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ వెంకటేశ్వర్లు దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు, ఎస్ఐ సిబ్బందితో దాడి చేయడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. 3 పందెం కోళ్లు, 3 సెల్‌ఫోన్లు, 2 కత్తులు, 9 ద్విచక్రవాహనాలు, నగదు రూ. 2.630 ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేయగా మరికొందరు పరారీలో ఉన్నారని తెలిపారు.

కళాశాలపై ఫిర్యాదు

నస్పూర్, జనవరి 20 : మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాసగార్డెన్ సమీపంలో ఓ అద్దె భవనంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బన్సల్ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సురేశ్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, ప్రవీణ్‌కుమార్, క్రాంతికుమార్, సల్మాన్‌పాషా, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం సందర్శన

బెల్లంపల్లి, జనవరి 20 : బెల్లంపల్లిలోని కాళోజీ శాఖ గ్రంథాలయాన్ని ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న సోమవారం సందర్శించారు. గ్రంథాలయ సమయాన్ని పెంచాలని, మూత్రశాలలకు తాగునీటి సమస్య ఉందని, బోర్ వేయించాలని పోటీ పరీక్షల అభ్యర్థులు కోరారు. గ్రంథాలయం ప్రతి రోజూ 12 గంటలు పని చేస్తుందని ఆర్డీవో తెలిపారు.

కాగజ్‌గర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మృతి

దహేగాం, జనవరి 20 : మండలంలోని ఒడ్డు గూడ గ్రామానికి చెందిన నజీర్ (35) కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం తెల్లవారుజామున తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రమాదేవి దంపతులతో పాటు నాయకులు, అధికారులు సానుభూతి తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూర్, జనవరి 20 : ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, ఎంఈవో మల్లేశం, సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవదాస్, సంపత్, సీనియర్ నాయకులు గొర్లపల్లి ప్రకాశ్, ఖగపతి, చంద్రశేఖర్, అశోక్, శంకర్, ఉపాధ్యాయులున్నారు.

వాటర్ కూలర్ విరాళం

హాజీపూర్, జనవరి 20 : మండలంలోని దొనబండ ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన కోట సత్యగౌడ్ తన కూతురు జ్ఞాపకార్థం 80 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ కూలర్‌ను అందజేశారు. సత్య గౌడ్‌ను ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడి సత్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులున్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

రెబ్బెన, జనవరి 20: రెబ్బెన మండలం కొండపల్లికి చెందిన చునార్కర్ శంకర్ పై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన చునార్కర్ తుకారాంపై కేసు నమోదు చేసినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..కొండపల్లిలో నివాసం ఉంటున్న శంకర్, తుకారాం లు ఇద్దరు ముందు, వెనుక ఇండ్లలో నివాసం ఉంటున్నారు. శంకర్ ఇంటి పక్కన ఉన్న దారి మీదుగా తుకారాం తన ఇంటికి వెళ్లాలి. కొన్ని సంవత్సరాలుగా తుకారాం మేకలు దారిలో గొడ పక్కన కట్టేస్తున్నాడు. 20 రోజుల క్రితం శంకర్ తన ఇంటికి రంగులు వేయించాడు. మేకలతో రంగులు వేసిన గోడలపై బురద పడుతుందని, వాటిని ఇంటి లోపలికి కట్టేయాలని తుకారాంను శంకర్ కోరాడు. దీంతో శంకర్‌పై ఆగ్రహంతో గొడ్డలితో దాడి చేయగా గాయాలయ్యాయి. అతడిని ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చునార్కర్ శంకర్ భార్య కమల ఫిర్యాదు మేరకు చునార్కర్ తుకారాంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ట్రైనింగ్‌లో ఉపాధ్యాయులు

నస్పూర్/తాండూర్, జనవరి 20 : ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఎన్ఈపీ 2020 ఇన్‌సర్వీసు ట్రైనింగ్‌లోభాగంగా 9 రాష్ట్రాలకు చెందిన 116 మంది ఉపాధ్యాయులు సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్స్ ట్రైనింగ్ న్యూ ఢిల్లీలో 20 రోజుల పాటు జరిగే ట్రైనింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ నెల 8 నుంచి 28 వరకు ఈ ట్రైనింగ్ జరగనుంది. తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన 10 మంది ఉపాధ్యాయులు సోమవారం బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా మంచిర్యాల నుంచి ఉపాధ్యాయులు విద్యాసాగర్, రమణయ్య పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌దే

• మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

అరుణక్కనగర్‌లో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 20 : శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న వారికి పట్టాలిచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని అరుణక్కనగర్‌ను ఆయన సందర్శించారు. వాడ వాడలా తిరిగి సమస్యలు, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో బంగ్లాలు కట్టుకున్న వారితో మాటా మంతి నిర్వహించారు. దివాకర్‌రావు మాట్లాడుతూ శ్రీరాంపూర్, సీసీసీ, నస్పూర్ ఏరియాలో 3500 వేల మందికి పట్టాలిచ్చామన్నారు. కార్మిక కుటుంబాలు, ప్రజలు గుడిసెల స్థానంలో బిల్డింగ్‌లు కట్టుకొని ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని చెప్పారు. వేలాది రూపాయల విలువ గల స్థలాలు ఇప్పుడు లక్షలకు చేరాయన్నారు. సాంకేతిక కారణాలతో కొందరికి పట్టాలు రాలేదని, వారికి కూడా అందరికీ ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు, నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, మాజీ సర్పంచ్ గుంట జగ్గయ్య, మాజీ ఎంపీటీసీలు సిద్ధం తిరుపతి, గుమ్మడి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ముక్కెర వెంకటేశం, నాయకుల ప్రశాంత్, తిరుమల్‌రావు, రఫీఖ్‌ఖాన్, ఎల్లయ్య, రాజేశ్వర్‌రెడ్డి, కాటం రాజు, పెట్టం నరేశ్, రమేశ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి మంచిర్యాలలో వార్డు సభలు

మంచిర్యాలటౌన్, జనవరి 20: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు.22వ తేదీన 1,2,3,4,5,6,7,8,9,10,11,12,వార్డులో వార్డు సభలు నిర్వహిస్తామని తెలిపారు. 23వ తేదీన 13, 14,15,16,17, 18,19,20,21, 22,23,24 వార్డుల్లో, 24వ తేదీన 25,26,27,28,29,30, 31, 32, 33,34, 35,36 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సింగరేణి విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు

మంచిర్యాల అర్బన్, జనవరి 20: సింగరేణి విశ్రాంత కార్మికుల కు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. సోమవారం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, అధికారులు, నాయకులతో శ్మశాన వాటిక పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. దరఖాస్తులు పరిశీలించిన తరువాత సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఐబీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం జరుగుతుందని, జాతీయ స్థాయిలో ఫిష్ పాండ్ మంజూరు కాగా టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 9,10 తేదీల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరువురు మంత్రులు మంచిర్యాలకు రానున్నట్లు పీఎస్ఆర్ తెలిపారు. పురోభివృద్ధిలో ఉన్న అభివృద్ధి పనులను, పట్టణాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల పోస్టర్ల విడుదల

మందమర్రి, జనవరి 20: వచ్చే నెల 1,2 తేదీల్లో మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల పోస్టర్లను సోమవారం శ్రీవెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్ కళాకారులతో కలిసి విడుదల చేశారు. పోటీలు నిర్వహణపై రిథమ్ డ్యాన్స్ అకాడమీ కొరియో గ్రాఫర్ ఉడుత సాగర్‌ను అభినందించారు. మాట్లాడుతూ రిథమ్ డాన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న పోటీల్లో విజేతలకు రూ.55,555 నగదు పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు సాదనవేని ప్రభాకర్, ఎగ్గేటి రాజేశ్వర్‌రావు, ఉప్పులేటి నరేశ్, రాకం సంతోశ్, వెల్తూరి పోషం, నీలాల శ్రీనివాస్, సది, సునార్కర్ రాంబాబు, దుర్గం కృష్ణ, నర్సింగ్, క్రేజీ విజయ్, తాజ్, తిరుపతి, గౌరేశ్, స్టాలిన్, టింకు, అరవింద్, సాయి, ఎం.సాయి, అబ్బూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మంచిర్యాల టౌన్ (దండేపల్లి), జనవరి 20 : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన మంద రాజు, జిల్లపెల్లి పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్, యువ నాయకులు విజిత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ నాయకులు గోల్ల రాజమల్లు, అల్లంల సంతోష్, భూమన్న, బొమ్మెన మహేశ్, తదితరులు ఉన్నారు.

భూ సమస్యలపై ప్రజావాణిలోఫిర్యాదు

కాసిపేట, జనవరి 20 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలపై ఎంపీవో శేఖ్ సర్దార్ అలీకి పలువురు ఫిర్యాదు చేశారు. ముత్యంపల్లిలోని సర్వే 102లో తన భూమిని కబ్జా చేశారని బొండ్ల రవి తనకు న్యాయం చేయాలని కోరారు. కాసిపేట శివారులోని సర్వే నంబర్ 293/అ లోని తమ భూమిపై దౌర్జన్యం చేస్తున్నారని, భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని కోరుతూ దాసరి రాంచందర్ ఫిర్యాదు చేశాడు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ

మంచిర్యాలటౌన్, జనవరి 20 : ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు బ్రాంజ్ మెడల్ సాధించింది. సెమీఫైనల్‌లో మహబూబ్‌నగర్ జట్టుతో తలపడ్డ ఉమ్మడి జిల్లా జట్టు దానిలో ఓటమి పాలై మూడోస్థానంలో నిలిచింది. బ్రాంజ్ మెడల్ సాధించి తిరిగి వచ్చిన జిల్లా జట్టుకు సోమవారం మంచిర్యాలలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మిఠాయిలు తినిపించారు. క్రీడాకారులను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్, కోశాధికారి అలుగువెల్లి రమేశ్‌రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, డైసో కీర్తి రాజవీర్, సీనియర్ పీడీ రేని రాజయ్య, కోచ్ సునార్కర్ అరవింద్, మేనేజర్ సాయి, కర్ర సాము అంతర్జాతీయ క్రీడాకారుణులు శృతి, వర్ష అభినందించారు.

మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ర్యాలీ

బెల్లంపల్లి, జనవరి 20 :ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తిలక్‌స్టేడియం నుంచి బజార్ ఏరియా మీదుగా కాంటా చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ తన స్వలాభం కోసం మాలలను రెచ్చగొడుతూ వర్గీకరణకు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడిపై ఫిర్యాదు

కాసిపేట, జనవరి 20 : కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు పంగ లచ్చయ్య ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అట్కపురం రమేశ్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

• మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

అర్జీలు స్వీకరిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్

నస్పూర్, జనవరి 20 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా నస్పూర్, మందమర్రి, బెల్లంపల్లి, చంద్రవెల్లి, తాండూర్, రేచిని, జైపూర్, కాసిపేట, మంచిర్యాల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

• కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 20 : జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం మండలంలోని బూరుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడలో ప్రతిమ ఫౌండేషన్, నాబార్డు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి నాబార్డు అధికారి కౌశిక్, డీఆర్డీవో దత్తారాం, డీఎంహెచ్‌వో సీతారాం నాయక్‌తో కలిసి హాజరయ్యారు. జిల్లా ప్రభుత్వ ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాబార్డు ద్వారా గిరిజనులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో జాతరలు, వర్ధంతి సభలు, మార్లవాయి, జంగుబాయి జాతర, జోడే ఘాట్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని బూరుగూడ పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రతిమ ఫౌండేషన్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 20 : ఈ నెల 26న 75వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో అధికారి లోకేశ్వర్‌రావుతో కలిసి గణతంత్ర వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ వరకు ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలని, గణతంత్ర దినోత్సవం రోజున ప్రత్యేక వైద్య శిబిరం, స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

• మున్సిపల్ కార్యాలయం ఎదుట అఖిల పక్షం ధర్నా

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న జేఏసీ నాయకులు

మందమర్రి, జనవరి 20: మందమర్రి మున్సిపాలిటీలో పాలక వర్గం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎన్నికల సాధన కమిటీ (అఖిల పక్షం) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం ఇచ్చారు. ఎన్నికల సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏజెన్సీ పరిధిలో ఉండడంతో దశాబ్దాలు గడిచినా పాలక వర్గం ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. దీంతో మున్సిపాలిటీలో అభివృద్ధి ఆశించిన మేరకు జరగడం లేదన్నారు. అంతకు ముందు పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా నుంచి ర్యాలీ తీశారు.

సమీరారెడ్డికి సౌత్ ఇండియా ఉమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డు

అవార్డును అందుకుంటున్న సమీరారెడ్డి

మంచిర్యాలటౌన్, జనవరి 20: మంచిర్యాల పట్టణానికి చెందిన నాచురోపతి యోగ వైద్యురాలు, మైత్రీ యోగా ప్రకృతి చికిత్సా కేంద్రం వ్యవస్థాపకులు డా సమీరా రెడ్డికి సౌత్ ఇండియా ఉమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డు దక్కింది. నేచూరోపథీ, యోగ ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, యూట్యూబ్, ఆకాశవాణి ఆదిలాబాద్ ద్వారా ఆరోగ్య చైతన్యాన్ని కలిగించడంతో పాటు, ఎన్నో ఉచిత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న తన సేవలకు గుర్తింపుగా సౌత్ ఇండియా ఉమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డును ఈ నెల 19న హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో సినీనటి కవిత చేతుల మీదుగా అందుకున్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియాలోని ఐదు రాష్ట్రాల్లో తమ ప్రతిభను కనబరిచి మహిళా సాధికారత దిశగా సమాజంలో అందరికీ సేవలు అందించినందుకు గాను వాళ్ల అవుట్ స్టాండింగ్ పర్‌ఫార్మెన్స్‌ని గుర్తించి 130 మంది తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ కర్ణాటకకు చెందిన మహిళలకు సౌత్ ఇండియా విమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డులను అందజేశారు. వారిలో మంచిర్యాలకు చెందిన సమీరారెడ్డి ఉన్నారు.

ఎన్ఎంఎంకు దేవులవాడ హెచ్ఎం

అర్చనను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోటపెల్లి, జనవరి 20 : నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎంఎం లో సభ్యురాలిగా మండలంలోని దేవులవాడ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న నూగూరి అర్చన ఎంపికయ్యారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. అర్చన గతంలో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

• నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల నిరసన

తాండూర్: తంగళ్లపల్లి పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

తాండూర్, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జనవరి 30 : ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని కోరుతూ కన్నెపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె జయకృష్ణ, పీఆఈఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు గుని గంటి మోహన్, నాయకులు విశ్వనాథ్, సతీశ్, శారద, శ్రీకాంత్, మాలతి, వహీదా ,సునీత, స్వర్ణలత పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, జనవరి 20 : ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలని శ్రీరాంపూర్ ఆర్‌కే 8 కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యరకమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అసంపెల్లి రమేశ్ ఉపాధ్యాయురాలు సరిత పాల్గొన్నారు.

తిర్యాణి,జనవరి 20: ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేయడం సరైంది కాదని పీఆర్‌టీయూ టీఎస్ మండలాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పీఆర్టీయూ సంఘం నాయకులు సాంబశివరావు, లెవన్‌కుమార్, తిరుపతి, దత్తుమూర్తి, సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

బెల్లంపల్లి, జనవరి 20 : ప్రధానోపాధ్యాయుడిపై దాడికి వ్యతిరేకంగా బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజవేణు, హెచ్ఎం సుంకరి లక్ష్మి, ఉపాధ్యాయులు స్వర్ణలత, వసంత, తిరుపతి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి

• ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు

మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు

సీసీసీ నస్పూర్, జనవరి 20: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ జే నరసింహులు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం సీసీసీ నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌తో జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హెచ్ఓడీ నారాయణమూర్తి, ట్రాఫిక్, కళాశాల సిబ్బ